క్లుప్తంగా

కలాం ఆదర్శనీయుడు



కలాం విగ్రహానికి నివాళి అర్పిస్తున్న డాక్టర్ షేక్ గౌస్ మొహినుద్దీన్ తదితరులు

పహాడీషరీఫ్: ప్రతీ ఒక్కరు మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అడుగుజాడల్లో నడవాలని ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్(ఆర్అండ్‌డీ) చీఫ్ ఇంజనీర్ డాక్టర్ షేక్ గౌస్ మొహినుద్దీన్ సూచించారు. కలాం జయంతి సందర్భంగా పహాడీషరీఫ్ ఆర్‌సీఐలోని విజ్ఞానభూమిలో ఉన్న ఆయన విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు నైతిక విలువలు పాటిస్తూ పనిచేయాలన్నారు. జాతి నిర్మాణం పట్ల కలాం అంకితభావం, నిబద్ధత ఫలితంగా అక్టోబర్ 15ను ఐక్యరాజ్యసమితి ×ప్రపంచ విద్యార్థి దినోత్సవం※గా ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రకుంట అభివృద్ధికి కృషి

పహాడీషరీఫ్: అభివృద్ధి పనులు పూర్తయితే ఎర్రకుంట రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని జల్‌పల్లి కౌన్సిలర్ దిల్రుసా హసన్ షా అన్నారు. ఆదివారం ఆయన బారా మల్గీస్ ప్రాంతంలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రూ.92 లక్షల వ్యయంతో ఎర్రకుంటలో సీసీ, డ్రైనేజీ పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నాయన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రత్యేక చొరవతో జల్‌పల్లి మున్సిపాలిటీలో వందల కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోసిన్ కులాగీ, సమీ, సలీం, మహమూద్ బారాం, సయ్యద్ ఇర్ఫాన్, అబ్దుల్ రహిమాన్ కులాగీ, అలీ జాబ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

పహాడీషరీఫ్: మామిడిపల్లి శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. శుద్ధ పాడ్యమిని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు యు.సుధీర్ కుమార్, అర్చకులు నర్సింహ స్వామి, హరీశ్ స్వామిల పర్యవేక్షణలో విష్వక్సేన పూజ, పుణ్యాహవచనము, అంకురార్పణ పూజలను నిర్వహించారు. 11వ డివిజన్ కార్పొరేటర్ సుక్క శివకుమార్, బీఆర్ఎస్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు నరేందర్‌గౌడ్ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటేశ్ వాల్మీకి, ఈఓ ఎల్.మురళీ కృష్ణ, సభ్యులు ఇసంపల్లి పద్మ శంకర్ గౌడ్, పెండ్యాల కృష్ణ సాయి, సహదేవ్, అశోక్ ముదిరాజ్‌లు భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. మామిడిపల్లి గ్రామానికి చెందిన దాత ఎడ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆరు రోజుల పాటు నిత్యాన్నదానం ఏర్పాటు చేశారు.

సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

కందుకూరు: కందుకూరు జెడ్పీహెచ్ఎస్‌లో చదువుల తల్లి సరస్వతిదేవి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఆ పాఠశాలలో చదివిన 1995–96 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ముందుకొచ్చి అమ్మవారి విగ్రహం ప్రతిష్ఠకు శ్రీకారం చుట్టారు. ఆదివారం వేద పండితుడు అజయ్‌శర్మ ఆధ్వర్యంలో భూమి పూజతో పాటు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్తీక మాసంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూమిరెడ్డి, యాదగిరి, జైపాల్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, బి.ఎల్లారెడ్డి, జి.ఎల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నవీన్, హరికిషన్‌రెడ్డి, శ్రీరాములు, జ్యోతి, నీరజ, వనజ, కల్పన, అశోక్, సత్యనారాయణ, వెంకటస్వామి, రాఘవులు, యాదగిరి, శ్రీను, రవి, మహేదర్, అంజయ్య, నర్సింహ పాల్గొన్నారు.

సబ్ డివిజన్ పరిధిలో ప్రత్యేక నిఘా



జల్‌పల్లి కార్గో రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తున్న ఏసీపీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ సతీశ్

పహాడీషరీఫ్: అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని జల్‌పల్లి పి–7 కార్గో రోడ్డులో పోలీసులు ఆదివారం విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. మహేశ్వరం ఏసీపీ శ్రీనివాస్, పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ కె.సతీశ్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిణి పరిమళ, ఎస్సై డి.శ్రీను సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనాలు, కార్లలో సోదాలు నిర్వహించారు. మైలార్‌దేవ్‌పల్లి నుంచి శంషాబాద్, శ్రీశైలం వెళ్లే రహదారి కావడంతో నగదు, మద్యం తరలించే అవకాశం ఉన్నందున ఈ తనిఖీలు చేపట్టినట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. మహేశ్వరం సబ్ డివిజన్ పరిధిలో ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఎన్నికలు సజావుగా సాగేలా చూస్తామన్నారు. గన్ లైసెన్స్ కలిగిన వారి నుంచి ఇప్పటికే డిపాజిట్ చేయించుకున్నామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.



మహేశ్వరం: శివ గంగ రాజరాజేశ్వరాలయంలో భక్తుల హోమం



మహేశ్వరం: నాగారంలో అమ్మవారికి బంగారు ముక్కుపుడక సమర్పిస్తున్న పాండుయాదవ్

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- క్యాత్యాయిని దేవిగా రాజరాజేశ్వరి
- పలు గ్రామాల్లో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనలు
- భక్తుల ప్రత్యేక పూజలు

మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి రోజు శ్రీకాత్యాయినిదేవి అలంకారములో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మహేశ్వరం గ్రామానికి చెందిన తెలిజిర్ మంగమ్మ–లక్ష్మయ్య దంపతులు హోమం నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్‌గౌడ్, మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్వర్ణగంటి ఆనందం, ఎంపీటీసీ సభ్యుడు సుదర్శన్ యాదవ్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ నవీన్, ఆలయ డైరెక్టర్లు చంద్రయ్య, యాదమ్మ, బాల్‌రాజ్, వెంకటేశ్, రవి, మహేందర్, ఆలయ ఈఓ మురళి కృష్ణ, పూజారులు వీరేశం, రాజు, జగదీశ్, చెన్నాబస్వ, రవికాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదేళ్ల ముక్కుపుడకల సమర్పణ

మండల పరిధిలోని నాగారం, అమీర్‌పేట్, మన్నాన్‌పల్లి, డబీల్‌గూడ గ్రామాల్లో ఆదివారం భక్తులు దుర్గమాతను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. నాగారంలో పీఏసీఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్ గ్రామంలో పొడు చెట్టు వద్ద, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవార్లకు 12 గ్రాముల బంగారు ముక్కు పుడకలను సమర్పించారు. వచ్చే ఎన్నికల్లో సబితారెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నామన్నారు. అమ్మవారికి తొమ్మిదేళ్లుగా బంగారు ముక్కు పుడకలను సమర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు, మాజీ సర్పంచ్ దశరథ, దుర్గమాత ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మన్నాన్‌పల్లి గ్రామంలో దుర్గమాత అమ్మవారికి హనుమాన్ ఆలయం వద్ద, బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్నాన్‌పల్లి గ్రామ సర్పంచ్ అరుణ, ఉప సర్పంచ్ నర్సింహయాదవ్, గ్రామస్తులు ఆంజనేయులు గౌడ్, రాఘవేందర్ గౌడ్, బాల్‌రాజ్ గౌడ్, రమేశ్ పాల్గొన్నారు. అమీర్‌పేట్‌లో సర్పంచ్ శ్రీశైలంగౌడ్, ఎంపీటీసీ కుమారి రాయప్ప, ఉప సర్పంచ్ నర్సింగ్, మార్కెట్ కమిటీ, పీఏసీఎస్ డైరెక్టర్లు దేవవరం గౌడ్, నర్సింహ, వార్డు సభ్యులు వెంకటేశ్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు.



మహేశ్వరం: మన్నాన్‌పల్లిలో గ్రామస్తుల పూజలు



బడంగ్‌పేట: ఏజీఆర్ కాలనీలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ స్వప్న



మహేశ్వరం: అమీర్‌పేట్‌లో..

నూతన కమిటీల నియామకం

రాఘవేంద్ర కాలనీ అధ్యక్షుడిగా ఆంజనేయులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం సమావేశాన్ని ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కామల్ల ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణచారి, ఎ.రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా టి.ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా జాన్‌రెడ్డి, కోశాధికారిగా జవహర్, గౌరవ అధ్యక్షులుగా కర్రె కృష్ణ, గౌరవ సలహాదారులుగా శ్రీధర్, కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధికి పాటుపడుతానని నూతన అధ్యక్షుడు ఆంజనేయులు తెలిపారు. నియామకానికి సహకారం అందించిన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాములు, సుధాకర్‌రెడ్డి, రవి కుమార్, భరత్, కాలనీ యూత్ వింగ్ నాయకులు సాయి నిఖిల్, సన్ని, రాజేష్, సూర్యప్రకాష్, సాయి కార్తిక్, అనుదీప్‌రెడ్డి, రాఘు పాల్గొన్నారు.

తిరుమలనగర్ కాలనీ ఫేస్–1కు వెంకటేశ్

కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడలోని తిరుమలనగర్ కాలనీ ఫేస్–1 సంక్షేమ సంఘాల ఎన్నికలు నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎ.వెంకటేశ్, గౌరవ అధ్యక్షులుగా జి.మల్లికార్జున్ రెడ్డి, పాండునాయక్, ప్రధాన కార్యదర్శి రవీంద్రచారి, కోశాధికారి ప్రభాకర్‌గౌడ్, ఆడిట్ అధ్యక్షులుగా కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా వెంకట్‌రెడ్డి, నర్సింహచారి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వల్లపురెడ్డి, అనంతుల యాదయ్య, శశికాంత్, కుమార్, రవి, యాదగిరి, దస్తగిరి, లీగల్‌సెల్ అధ్యక్షులుగా నారాయణ ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

అమరావతి కాలనీకి ప్రవీణ్‌కుమార్

బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని అమరావతి కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బోనే ప్రవీణ్‌కుమార్, గౌరవ అధ్యక్షులుగా సంపెల్లి మహేందర్‌రావు, ఉపాధ్యక్షులు మల్లెపూల పాండు, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌గౌడ్, కోశాధికారి సింహాద్రి రాజు, సంయుక్త కార్యదర్శి రాధాకృష్ణ, ప్రచార కార్యదర్శి కార్తీక్‌గౌడ్, గౌరవ సలహాదారులుగా పద్మనాభం, ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



మీర్‌పేట: బాణసంచా కాలుస్తున్న పార్టీ నాయకులు

గులాబీ నేతల మేనిఫెస్టో సంబురాలు

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం పెంచేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేశారని నియోజకవర్గ బీఆర్ఎస్ నేతల సంబురాలు చేసుకున్నారు. కేసీఆర్ బీమా, ఆరోగ్య శ్రీ ఇన్సూరెన్స్ పెంపు, సౌభాగ్య లక్ష్మి, అన్నపూర్ణ పథకాలతో ప్రజల మేనిఫెస్టో విడుదల చేశారని పార్టీ శ్రేణులు బాణసంచాలు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు.

– మహేశ్వరం జోన్ బృందం



తుక్కుగూద: బీఆర్ఎస్ నాయకుల సంబురాలు



హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లో..

కాంగ్రెస్‌తోనే ప్రజలకు సమన్యాయం

పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు జంగారెడ్డి

కందుకూరు: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాతనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్.కృష్ణనాయక్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బాచుపల్లి, పులిమామిడి, మాదాపూర్ గ్రామాల్లో ఆరు గ్యారెంటీలపై ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో పలువురు హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు ఉపయోగపడేలా ఉన్నాయన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సమప్రాధాన్యం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు సరికొండ మల్లేశ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ప్రశాంతిరెడ్డి, యూత్, బీసీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు నరసింహాచారి, ఎస్.జగన్, అజీజ్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి అఫ్జల్‌బేగ్, సోషల్ మీడియా అధ్యక్షుడు పి.సిద్ధేశ్వరగౌడ్, బి.పాండురంగారెడ్డి, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు: పులిమామిడిలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఆరు నెలల్లో గ్యారెంటీలు అమలు

తుక్కుగూడ: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాతారెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్‌లో పలు పార్టీల నుంచి 100 మంది కార్యకర్తలు హస్తం గూటికి చేరారు. ఈ సందదర్భంగా ఆమె కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జంపన్న యాదవ్, నాయకులు శివగళ్ల యాదయ్య, ధనంజయ్, మహేశ్, సల్మాన్, దేవేందర్, పాండు నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఐలయ్య, నర్సింగ్, శేఖర్, శ్రీశైలం, రాజు, నందు, సురేశ్, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

జనగర్జనను విజయవంతం చేయాలి

బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు లక్ష్మణ్

తుక్కుగూడ: బీజేపీ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేటలో నిర్వహించే జనగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ సభకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరవుతారని చెప్పారు. పార్టీ కౌన్సిలర్లు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు.

కష్టపడి చదివితేనే ఉద్యోగాలు



కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించిన వెంకటేశ్‌గుప్తా

మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్‌గుప్తా

హుడాకాంప్లెక్స్: కష్టపడి చదివితే ఉద్యోగాలు సాధించవచ్చని మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌గుప్తా అన్నారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ పోలీసు నియామక పరీక్షల్లో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ ద్వారా 1500 నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వగా అందులో 500లకు పైగా ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ నందు నాయక్, ఎంపీపీ నిర్మలగౌడ్, సర్పంచ్ గోపాల్‌నాయక్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నర్సింహ, సర్పంచ్ హనుమా నాయక్, ఎస్ఐ నవీన్, వెంకటేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధికే మళ్లీ అవకాశం ఇవ్వండి



తిమ్మాపూర్ బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశమైన జంగారెడ్డి తదితరులు



మహేశ్వరం: సమావేశంలో పాల్గొన్న నాయకులు

- జెడ్పీటీసీ సభ్యుడు జంగారెడ్డి
- సబితారెడ్డి విజయం కోసం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

కందుకూరు: మహేశ్వరం నియోజకవర్గం నిరంతర అభివృద్ధికి సబితమ్మ కృషి చేసిందని, అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని సరస్వతిగూడ, అగర్‌మియాగూడ, జబ్బార్‌గూడ, తిమ్మాపూర్, లేమూరు, బైరాగిగూడ గ్రామాల్లో మంత్రి సబితా రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో సబితారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బి.రాము, భూపాల్‌రెడ్డి, జి.గోపాల్‌రెడ్డి, సుగుణమ్మ, పరంజ్యోతి, బీఆర్ఎస్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ జి.విజేందర్‌రెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.మేఘనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు వట్నాల ఈశ్వర్‌గౌడ్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పి.భిక్షపతి, నాయకులు రేవంత్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, వెంకటేశ్‌గౌడ్, సంజీవరెడ్డి, జంగారెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు ఎస్.అమరేందర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ దీక్షిత్‌రెడ్డి, యూత్ ఉపాధ్యక్షుడు జి.రామృష్ణ, శ్రీకాంత్, నరసింహ, లక్ష్మణ్, మల్లేశ్ పాల్గొన్నారు.

బేగరికంచెలో..

మండల పరిధిలోని బేగరికంచెలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సబితమ్మ గెలుపునకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కార్తీక్ ముదిరాజ్, సర్పంచ్ సరళమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కాకి రాములు, సీనియర్ నాయకులు కాకి దశరథ, రూప్లానాయక్, భిక్షపతి, మహేందర్‌రెడ్డి, కృష్ణయ్య, భగవంతు, శ్రీనివాస్, లక్ష్మయ్య, భవానీకుమార్, పాండు పాల్గొన్నారు.

'మంత్రి గెలుపు ఖాయం'

మహేశ్వరం: మహేశ్వరం నియోజకవర్గంలో సబితమ్మ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని బీఆర్ఎస్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు వట్టెల మల్లేశ్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మహేశ్వరం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సబితారెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనంద్, శివగంగ రాజరాజేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్‌గౌడ్, ఆలయ డైరెక్టర్ చంద్రయ్య,నాయకులు నవీన్, మీనాజ్‌పటేల్, సమీర్, మనోహర్, ప్రభాకర్, ఆదిల్, బాలయ్య, చంద్రమౌలి, సంజీవ, యాదగిరి, కృష్ణ, వీరబాబు పాల్గొన్నారు.

ప్రజలను ఆదుకోవడంలో మంత్రి విఫలం

బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీరాములు యాదవ్

పహాడీషరీఫ్: శంషాబాద్ విమానాశ్రయం కోసం భూములను త్యాగం చేసిన మామిడిపల్లి ప్రజలను ఆదుకోవడంలో మంత్రి సబితారెడ్డి విఫలమయ్యారని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆరోపించారు. పార్టీ బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మామిడిపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన చాయ్ పే చర్చలో ఆయన ప్రసంగించారు. దళిత బంధు, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎంత మంది స్థానికులకు ఇచ్చారో బీఆర్ఎస్ నాయకులు చెప్పాలన్నారు. మాయమాటలు చెప్పి మరోసారి అధికారంలోకి రావాలని భావిస్తున్న బీఆర్ఎస్‌కు భంగపాటు తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేణు గౌడ్, నరేష్ యాదవ్, రంగనాథ్, పద్మారావు, రంగనాథ్, విశ్వనాథ్‌గౌడ్, గణేష్‌గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న, శ్రీరాములుయాదవ్